ప్రజాశక్తి
మంగళవారం 29 అక్టోబర్ 2024
5
అనంతపురం



వేడుకుంటున్నా.. పట్టించుకోరా..?

జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల నిరసన



గుత్తిలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఆయా మున్సిపాల్టీల ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నాడు నిరసన తెలిపారు. అనంతపురం, గుంతకల్లు, గుత్తి, కళ్యాణదుర్గం, రాయదుర్గంలో కార్మికులు మున్సిపల్ కార్యాలయాల వద్ద బైటాయించి ధర్నా చేపట్టారు. కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఇంజినీరింగ్ క్లాప్ డ్రైవర్లకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలనే తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశారు.

వార్త 6లో

శ్రమజీవుల రాజ్యంతోనే అందరి అభివృద్ధి

- నూతన సమాజస్థాపన దిశగా అడుగులేయాలి
- విద్య, వైద్యం ఉచితాలు కాదు.. హక్కుగా అమలు చేయాలి..
- జాతీయోద్యమ స్ఫూర్తితో ఐక్యంగా పోరాడాలి
- లెనిన్ శతవర్ధంతి సభలో మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కుల, మత విద్వేష రాజకీయాలు, దోపిడీ, పెట్టుబడిదారీ వ్యవస్థ నశించి శ్రమజీవుల రాజ్యం వస్తేనే అందరి అభివృద్ధి జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ తెలిపారు. లెనిన్ శతవర్ధంతి సందర్భంగా సిపిఎం అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'లెనినిజం – నేటి సవాళ్లు' అనే అంశంపై ఎన్జీవో హోంలో సదస్సు నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఎంవిఎస్.శర్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో నయా ఉదారవాద విధానాలు అమలు జరిగిన నాటి నుంచి శ్రామిక, కార్మిక వర్గం దోపిడీకి గురవుతూ వారి హక్కులను కోల్పోతున్న దుస్థితి నెలకొందన్నారు. పాలక వర్గాలను పెట్టుబడిదారీ వ్యవస్థ శాసించే దుస్థితి దేశంలో నెలకొందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఇప్పుడు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ఏ వ్యవస్థ బాగు చేస్తుందనే అమలు చేశారో అదే వ్యవస్థ ఇప్పుడు కుప్పకూలే పరిస్థితి ఏర్పడిందన్నారు. పాలకులు కులం, మతం, విద్వేషరాజకీయాలను సామాజిక మాధ్యమాల ద్వారా చొప్పించి ప్రజల దృష్టిని పక్కదారికి మళ్లిస్తున్నారని తెలిపారు. పరిశ్రమలు తెస్తాం.. దేశం, రాష్ట్రం బాగుపరుస్తామంటూ పాలకులు ప్రకటనలు చేస్తున్నారు తప్పా ఆచరణలో ఎక్కడా వాటి ఊసు లేదన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచకుండా ఎన్ని పరిశ్రమలు పెట్టినా వృథానే అన్నారు. రైతు చట్టాలు అమలైతే దేశంలో ఊహించనంత దోపిడీ జరుగుతుందన్నారు. రైతు చట్టాల రద్దుకు ఉద్యమాలు జరగడంతో ప్రస్తుతానికి పాలకులు వెనకడుగు వేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కూడా ప్రజలు విసుగు చెంది నూతన ప్రభుత్వానికి పట్టం కట్టారని తెలిపారు. జగన్ విధానాల నుంచి బయటపడేందుకు ప్రజలు మార్పు కోరుకున్నారే తప్ప చంద్రబాబు ఏదో చేసేస్తాడని కాదన్నారు. మోడీ, చంద్రబాబు, జగన్ వీరందరూ పెట్టుబడిదారీ విధానాలను అమలు చేసే వారే అన్నారు. వీటి వల్ల సమాజంలో మార్పు రాదని దోపిడీ పెరిగి ఆర్థిక సంక్షోభానికి దారి తీస్తుందని చెప్పారు. విద్యా, వైద్యం హక్కుగా కాకుండా కొనుక్కునే దుస్థితి దాపురించిందన్నారు. భక్తిని కూడా వ్యాపారంగా మార్చేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వాలు విద్యా, వైద్యం సేవలను ప్రజలకు హక్కుగా అమలు చేయాలన్నారు. ప్రతి కుటుంబానికి నివాసం ఏర్పాటు చేయాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్నారు. స్థానికంగా ఉపాధి కల్పించాలన్నారు. సమాజానికి సేవ చేసిన అందరికీ పెన్షన్ సార్వత్రిక హక్కుగా అమలు చేయాలన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మూలించేందుకు కార్మిక వర్గం, శ్రామిక వర్గం సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో పాతుకుపోయిన పెట్టుబడిదారీ నయా ఉదారవాద విధానాలు రూపుమాపేందుకు లెనినిజం ఒక్కటే మార్గమని అందుకు నాటకాలు, సాహిత్యాలు వంటి వాటి ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అందరినీ కలుపుకుని వేదికగా ఏర్పాటై పాలకుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. సాగునీటి సాధన ప్రాజెక్టుల నీటి నిర్వహణ అంశాలపై పాలకుల బాధ్యతను గుర్తు చేస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాహితం కోరే వారందరినీ కలుపుకుని ప్రజలు, రైతులు, కార్మికులకు మంచి చేసేందుకు సిపిఎంగా ముందుకు నడుస్తున్నట్లు తెలిపారు. లద్దూ కల్తీలో ఉన్న శ్రద్ధ రైతులకు సాగునీరు ఇవ్వడంలో లేకపోవడం విచాకరం అన్నారు. ఒక కుటుంబంలో ఆస్తి తగాదా రాష్ట్ర సమస్యగా మారిపోయేలా రాజకీయాలు సాగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యమాలు, హక్కుల సాధన కోసం ప్రజలను చైతన్యం చేసేలా నూతన పంతాలను అనుసరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డా॥గేయానంద్, కేంద్ర సాహిత్య అకాడమీ శాశ్వత సభ్యులు రాచపాలెం చంద్రశేఖర్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, ఎస్ఎం.బాషా, మానవతా రక్తదాతల సంస్థ అధినేత తరిమెల అమరనాథ్‌రెడ్డి, సామాజిక వేత్త బోస్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బాలరంగయ్య, ఓ.నల్లప్ప, నాగేంద్రకుమార్, నగర కార్యదర్శులు ఆర్‌వి.నాయుడు, వి.రామిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణమూర్తి, నాగమణి, సాహితీస్రవంతి నాయకులు హరి తదితరులు పాల్గొన్నారు.



లెనినిజం-నేటి సవాళ్లు అన్న అంశంపై ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

ప్రాణాలను నిలిపే రక్తదానం : ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరొకరి ప్రాణం నిలిపిన వారమవుతామని ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. పోలీసు అమరవీరుల దినోత్సవాలను పురస్కరించుకుని జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ కాన్ఫరెన్స్ హాల్ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల అమరవీరుల దినోత్సవాలను పురస్కరించుకుని రక్తదానం, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించామన్నారు. రక్తదానం చేయడం అంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మ కల్పించడమే అన్నారు. ఆపద సమయంలో మానవత్వంతో రక్తదానం చేసి ప్రాణాలు నిలపాలన్నారు. రక్తదాన శిబిరంలో 162 మంది రక్తదానం చేశారు. సిఐలు ధరణి కిశోర్, క్రాంతికుమార్, శ్రీకాంత్, కనుమూరి సాయినాథ్, రఘు ప్రసాద్, ఆర్‌ఐ రెడ్డెప్పలతో పాటు పలువురు యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డివి.రమణమూర్తి, అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ వెంకటేష్ ప్రసాద్, జిల్లా సర్వజన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కిశోర్, డాక్టర్ రామస్వామి, బ్లడ్ బ్యాంకు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు. అనంతరం విధి నిర్వహణలో మరణించిన పోలీసు, హోంగార్డుల కుటుంబాలకు రూ.2.30 లక్షలను ఎస్పీ అందజేశారు.



రక్తదాన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ జగదీష్

డిఆర్‌ఒగా ఏ.మలోల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



బాధ్యతలు స్వీకరిస్తున్న డిఆర్‌ఒ మలోల

అనంతపురం జిల్లా నూతన డిఆర్‌ఒగా నియమితులైన ఎ.మలోల సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని డిఆర్‌ఒ ఛాంబర్లో మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన కలెక్టర్ వినోద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన డిఆర్‌ఒను పలువురు అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-గుంతకల్లు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందించే అర్జీలకు త్వరితగతిని పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం గుంతకల్లు పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం, కోర్టు కేసులు, పెన్షన్ల పంపిణీ, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి, రెవెన్యూ, సివిల్ సప్లయిస్, సర్వే శాఖల పరిధిలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులు జిల్లా కేంద్రంకు రాకుండా మండలాల్లోనే వారి సమస్యల పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సంబంధించి ప్రత్యేకంగా ఫోన్ నెంబర్ ఏర్పాటు చేసి, ఆ ఫోన్ నెంబర్‌పై విస్తతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఆయా శాఖల పరిధిలో రోజుకొక కోర్టు కేసును పరిష్కరించాలన్నారు. జిల్లాలో 792 కోర్టు కేసులు పెండింగ్ ఉన్నాయని వాటి పరిష్కారంపై తహశీల్దార్లు దృష్టి సారించాలని తెలియజేశారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ నవంబర్ 1వ తేదీన ఉదయం 6 గంటలకే మొదలు పెట్టాలన్నారు. ఇందుకు సంబంధించి ఈనెల 30వ తేదీనే బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఎబివిఎస్‌బి.శ్రీనివాస్, జెడ్పీ సిఇఒ వెంకటసుబ్బయ్య, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పీడీ ఈశ్వరయ్య, సిపిఒ అశోక్ కుమార్‌తో పాటు జిల్లా, డివిజన్, మండల అధికారులు పాల్గొన్నారు.



గుంతకల్లులో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించాలి

టిటిడి కళ్యాణ మండపంలో సోమవారం నాడు గుంతకల్లు రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీవో ఎబివిఎస్‌బి శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి 410 అర్జీలను స్వీకరించారు. అర్జీలను తక్షణం అధికారులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గుంతకల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని, పలు సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వినతి పత్రాలను అందజేశారు. అనంతరం పిఎం జన్మన్ ప్రైమ్ మినిస్టర్ జన జాతి ఆదివాసి న్యాయమహా అభియాన్ కింద గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్, మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గమనించండి, మీ కోసం.. ఉచిత అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.

డిజిటల్ యూనివర్సిటీగా మారుద్దాం

జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి హెచ్.సుదర్శనరావు



రక్తదాన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ జగదీష్

ప్రజాశక్తి-అనంతపురం

అనంత జెఎన్‌టియును డిజిటల్ యూనివర్సిటీగా మార్చేందుకు సమర్ధ్ ఉపయోగ పడుతుందని అనంతపురం జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి ఆచార్య హెచ్.సుదర్శన రావు తెలిపారు. యూనివర్సిటీలోని డాక్టర్ ఏపీజె.అబ్దుల్‌కలాం భవన్‌లోపి ఉపకులపతి కాన్ఫరెన్స్ హాల్లో ఐసిఐసిఐ బ్యాంకు ఫైనాన్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ సమర్థ అన్ని యూనివర్సిటీలు, కళాశాలల్లో అమలు చేస్తే బాగుంటుందన్నారు. సమర్థ భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న డిజిటల్ క్యాంపస్‌గా మారుతున్న ఉన్నత విద్యా సంస్థల పరివర్తనలో ఉత్ప్రేరకంగా ఉంటుందన్నారు. సమర్ధ్ సుపరిపాలనను డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ని అమలు చేయడానికి విశ్వవిద్యాలయాల కోసం ఉద్దేశించినదన్నారు. 2019 నుంచి సమర్ధ్ కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, నిట్, ఐఐటిలు, ఐఐఎంతో పాటు జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఉన్నత విద్యా సంస్థలకు విస్తరించిందని తెలిపారు. డిజిటల్ క్యాంపస్‌లు దేశవ్యాప్త నెట్‌వర్క్‌ను నిర్మిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య, వీసీ ఓఎస్‌డి ఎన్.దేవన్న, నాగ ప్రసాద్ నాయుడు, ఎపి.శివకుమార్, ఎస్‌వి.సత్యనారాయణ, జి.ప్రశాంతి, వైశాలి ఘోర్పడే, ఎన్.విశాలి, ఈశ్వర్ రెడ్డి, కిరణ్మయి, సుజాత, ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వసుంధర, పిఆర్‌ఒ డాక్టర్ బి.ఓంప్రకాష్, ఐసిఐసిఐ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ జి. రమేష్ రెడ్డి, ఆర్‌హెచ్ఎస్ కె.రాజశేఖర్, ఐఆర్‌ఆర్ఎం శివ శంకర్, పినాకి మిశ్రా పాల్గొన్నారు.

జెఎన్‌టియులో డైరెక్టర్లు బదిలీ

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం జెఎన్‌టియులో పరిపాలన సౌలభ్యం కోసం బోధనా సిబ్బందిని ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు ఆదేశాల మేరకు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.క్రిష్ణయ్య సోమవారం బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. జెఎన్‌టియు అకడమిక్ ఆడిట్ డైరెక్టర్‌గా ఆచార్య బి.దుర్గా ప్రసాద్‌ని నియమించారు. అక్కడ ఉన్న ఆచార్య ఎ.సురేష్ బాబును అడ్మిషన్స్ డైరెక్టర్‌గా నియమించారు. అడ్మిషన్స్ డైరెక్టర్‌గా ఉన్న డాక్టర్ ఆర్.కిరణ్మయిని ఇండస్ట్రియల్ ప్లేస్మెంట్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. ఇదివరకు ప్లేస్మెంట్ డైరెక్టర్‌గా ఉన్న డాక్టర్ ఎన్.విశాలిని అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్‌గా మార్చారు. పులివెందుల జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్‌గా ఉన్న ఆచార్య జివి.సుబ్బారెడ్డిని అనంతపురం ఒటిపిఆర్ఐ డైరెక్టర్ నియమించారు. పులివెందుల వైస్ ప్రిన్సిపల్‌గా అక్కడే ఉన్న కెమికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ శేష మహేశ్వరమ్మను నియమించారు. ఎంబిఎ విభాగ అధిపతిగా ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం ప్రొఫెసర్ బి.చంద్రమోహన్ రెడ్డిని నియమించారు. అక్కడున్న డాక్టర్ టి.నారాయణ రెడ్డిని హుమానిటీస్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్‌గా, ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్‌గా నియమించారు. కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతిగా ఎం.కళ్యాణ్ కుమార్‌ను నియమించారు. అక్కడున్న డాక్టర్ దిలీప్ కుమార్‌ను ఎన్ఐఆర్ఎఫ్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

గుత్తి కోటను సందర్శించిన పరిశోధన బృందం

ప్రజాశక్తి-గుత్తి

ఎంతో చారిత్రాత్మక గుత్తి కోటను పార్లమెంట్ పరిశోధన కమిటీ సభ్యులు సోమవారం సందర్శించారు. అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ వచ్చే పార్లమెంటు సమావేశాల్లో గుత్తి కోట అభివృద్ధి గురించి ప్రస్తావించేందుకు కోటను సందర్శించి ప్రణాళికలను రూపొందించాలని కేంద్ర పార్లమెంట్ పరిశోధన కమిటీ సభ్యులు యతిన్‌దీపక్, దివిటినికు సూచించారు. దీంతో వారు సోమవారం కోటలోని పురాత న ప్రదేశాలైన గుర్రపుశాల, మురారిరావు గద్దె, కిల్లాతోపాటు పలు ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా గుత్తికోట చరిత్రను సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్, గుత్తి కోట గైడ్ రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో సాధన ఇంగ్లీష్ మీడియం కరెస్పాండెంట్ పిల్లెల్లి కష్ణయ్య, గుత్తి కోట సంరక్షణ సమితి ఉపాధ్యక్షుడు కరిడికొండ సుధాకర్, బాబాసాహెబ్, శేఖర్, పురావస్తు సిబ్బంది ఆంజనేయులు, పర్వీన్‌బేగం, శ్రీరాములు, నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

గుత్తికోటలో పరిశోధన బృందం సభ్యులు



సాగుదారులకు పట్టాలివ్వాలి

సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-ఉరవకొండ

కూడేరు మండలంలో దాదాపు 40ఏళ్లుగా భూమిని సాగు చేస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం కూడేరు మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సాగుదారులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూడేరు మండలంలోని సర్వేనెంబర్ 535లో 40ఏళ్ల నుంచి దళితులు, బీసీలు, భూమిలేని నిరుపేదలు కొండ చెట్లు తొలగించి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. సాగు చేసే సందర్భంలో ముగ్గురు రైతులు పొలంలోనే ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. ప్రాణాలు పోయాయి తప్ప భూమి మాత్రం పేదలకు రాలేదన్నారు. సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని అనేకసార్లు రెవెన్యూ అధికారులను కోరినప్పటికీ పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఇప్పటికైనా సాగుదారులను గుర్తించి పట్టాలు ఇవ్వాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల నాయకులు కరీం, మల్లికార్జున, వీరప్ప, చిదంబరమ్మ, లక్ష్మీదేవి, అలివేలమ్మ, చిన్నరామక్క, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

కుక్కల కు.ని ఆపరేషన్లకు రూ.16లక్షలా..?

కౌన్సిల్ సమావేశంలో సభ్యుల నిలదీత

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని కుక్కలకు కుని ఆపరేషన్లు చేయించేందుకే సుమారు రూ.16లక్షలు ఖర్చు చేయడంపై పలువురు సభ్యులు నిలదీశారు. పురపాలక సంఘం అధ్యక్షులు పొరాళు శిల్ప అధ్యక్షతన సోమవారం పట్టనంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పలువురు సభ్యులు సమస్యలపై ఏకరువు పెట్టారు. ముందుగా సభ్యులు గోవిందరాజులు, అజయ్‌కుమార్, ప్రశాంతి, పద్మజ తదితరులు మాట్లాడుతూ పట్టణంలో పశువులు విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతున్నాయన్నారు. పశువులను నిర్లక్ష్యంగా రోడ్లపై వదిలిన యజమానులకు జరిమానా విధించాలని సూచించారు. అలాగే పట్టణంలో విపరీతంగా పెరిగిపోయిన కుక్కల సంతతి నివారణకు కుని ఆపరేషన్లు చేయించేందుకు ఒక్కో కుక్కకు రూ.2వేలు చొప్పున రూ.16 లక్షలు ఖర్చు చేయడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇకపోతే పట్టణంలో వివిధ ప్రాంతాల్లో రోడ్లపై ఉన్న గుంతలను మరమ్మతు చేయడానికి ప్రతిపాదనలను వార్డు సభ్యుల నుండి సమాచారం తీసుకుని పనులు చేపట్టాలని సభ్యులు ఇంజినీరింగ్ అధికారులను కోరారు. జెఆర్ఎస్ కాలనీలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని తిరిగి అద్దెకు ఇవ్వరాదని సభ్యులు సూచించారు. తర్వాత బిల్డింగ్ లైసెన్స్ ఫీజులు ఆక్రమణ ఫీజులను పెంచుతూ అధికారుల రూపొందించిన ప్రతిపాదనలను కౌన్సిల్ ఆమోదం తెలిపింది. జెండాలోని ఒక అంశం మినహా మిగిలిన అన్ని అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, వలీబాషా, కమిషనర్ దివాకర్‌రెడ్డి, డిఇ రవిప్రకాష్‌నాయుడు, ఎఇలు ప్రతాప్, నరసింహులు, టిపిఎస్ మురళీమోహన్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవీంద్రయాదవ్, అధికారులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సభ్యులు

పొంచి ఉన్న ప్రమాదం

శిథిలావస్థకు ఓవర్ హెడ్‌ట్యాంకు-ఆందోళనలో మురుకలపెంటవాసులు

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

మండల పరిధిలోని మురుకలపెంట గ్రామంలో ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. చాలాఏళ్ల క్రితం నిర్మించిన ఓవర్‌హెడ్ పిల్లర్లు పెచ్చులూడిపోయాయి. దీంతో రాడ్లు తేలాయి. ఫలితంగా పెచ్చులూడిన పొరల్లో నుంచి నీరు లీకవుతోంది. ట్యాంకుకు ఆనుకుని 8 ఇళ్లు ఉన్నాయి. కూలిపోయే దుస్థితిలో ఉన్న ట్యాంకు వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందోని ఆయా ఇళ్లలో నివసిస్తున్న వారు ఆందోళన చెందుతున్నారు. అంతేగాకుండా చిన్నపిల్లలు ఆడుకుంటూ ట్యాంకు వద్దకు వెళ్తుంటారు. ఈ నేపథ్యంలో జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే ఇదే గ్రామంలో నూతన ట్యాంకును నిర్మించారు. ఆ ట్యాంకుకు నీరు వదలకుండా శిథిలావస్థకు చేరుకున్న ట్యాంకుకే నీటి సరఫరా చేస్తుండటంతో ఆందోళన చెందుతున్నారు. ట్యాంకుకు మరమ్మతులు చేయాలని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు అంటున్నారు. గతంలో విన్నవించినప్పుడు నిధులు లేవని.. నిధులు వచ్చిన తర్వాత ట్యాంకు మరమ్మత్తులు చేయిస్తామని చెబుతున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు లేవని చెప్పారు.. ప్రస్తుతం ప్రభుత్వం మారింది కదా.. ఇప్పుడైనా నిధులు మంజూరు చేయించి ట్యాంకుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎలాంటి నష్టం సంభవించకనే ట్యాంకును తొలగించడమా.. లేక మరమ్మతులు అయినా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శిథిలావస్థకు చేరిన ఓవర్‌హెడ్ ట్యాంకు





ట్యాంకులో నీరు పడుతున్న చిన్నారి



ట్యాంకు నుంచి వృథాగా పోతోన్న నీరు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు ఆధ్వర్యంలో వినతులు


ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మునిసిపల్ కార్మికుల సమస్యలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు 1వ నగర అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వై.వెంకటనారాయణ, 2వ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.గురురాజా ఎస్.ముర్తుజ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణ డిమాండ్ చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్, అవుట్ సోర్సింగ్, ఇంజినీరింగ్, ఎంఎంఆర్, కోవిడ్, మలేరియా, గార్బేజ్, క్లాప్, బదిలీ కార్మికులు సమస్యలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా బకాయి సరెండర్ లీవుల మొత్తాన్ని అందజేయాలని, పిఎఫ్ అకౌంట్లు తెరవాలని, ఒపిఎస్ అమలు చేయాలని, యూనిఫాం, చెప్పులు, పరకలు, గంపలు, టబ్బులు, సబ్బులు, కొబ్బరినూనె, పనిముట్లు, రక్షణ పరికరాలు, కుట్టుకూలి, సకాలంలో ఇవ్వాలని కోరారు. వీటితోపాటు వాటర్ వర్క్స్‌లో పనిచేస్తున్న కార్మికులకు టిఎ, డిఎలు ఇవ్వాలని, ప్రమాద బీమాతో కూడిన పని భద్రత కల్పించాలని, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈపిఎఫ్, ఈఎస్ఐలలో ఉన్న తప్పులను సవరించాలని, చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉపాధి కల్పించి, ఎక్స్‌గ్రేషియా, డెత్ బెనిఫిట్స్ ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలను పరిష్కరించకపోతే దశలవారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. వీటితోపాటు అనేక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ధర్నా వద్దకు వచ్చిన మేయర్ వసీం సలీం, డిప్యూటీ మేయర్ వాసంతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బత్తల ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శి సాకే తిరుమలేశు, నగర కోశాధికారి లక్ష్మీనరసమ్మ, నగర మహిళా కన్వీనర్ మంత్రి వరలక్ష్మి, నగర ఉపాధ్యక్షులు శేషేంద్రకుమార్, మిత్రసంఘాల నాయకులు వెంకటేష్, రాజు, రెగ్యులర్ యూనియన్ నాయకులు ఎల్.ముత్తురాజు, ఆనంద్, నారాయణస్వామి, నాగేంద్ర, రామాంజి, పుల్లన్న, చలపతి, కిరణ్, శ్రీనివాసమూర్తి, బాబు, శీనా, మరియమ్మ, మంజుల, కృపమ్మ, రాఘవేంద్రప్రసాద్, నల్లప్ప, పెన్నోబిలేసు, అరుణమ్మ, భవాని, ఆంజనేయులు, ఎం.ఆదినారాయణ, హిమాంబి, జయరామ్, నారాయణస్వామి, నాగేంద్ర, రవి, కుమార్, హరి, రామాంజి, శివ, ప్రభాకర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాయదుర్గం : రాయదుర్గం పురపాలక సంఘంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక కూడలి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు రాము, మల్లేష్, తిప్పేస్వామి, ఎర్రిస్వామి, బసవరాజు, సిద్దలింగ, తిప్పేరుద్ర, ఆదిలక్ష్మి, వన్నూరుస్వామి, కార్మికులు పాల్గొన్నారు.



కళ్యాణదుర్గంలో ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు



అనంతపురంలో మేయర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు, కార్మికులు

కళ్యాణదుర్గం రూరల్ : పురపాలక సంఘంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శివ, వన్నూరుస్వామి డిమాండ్ చేశారు. వీటిరి ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు వంశీ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు వెంకటేష్, తిమ్మప్ప, నటరాజ్, రమణ, అలివేలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు అనుబంధ సంస్థ ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. వీరికి సిపిఎం మద్దతు పలికింది. ఈ సందర్భంగా పారిశుధ్య కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.సూర్యనారాయణ, ఎన్.రామాంజనేయులు, ఇంజినీరింగ్ కార్మికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాజ్ కుమార్, రవిశంకర్ మాట్లాడుతూ కార్మికుల పిఎఫ్, ఈఎస్ఐ సమస్యలను పరిష్కరించాలన్నారు. పనిముట్లను ఇవ్వాలన్నారు. చనిపోయిన కార్మిక కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలన్నారు. మున్సిపాలిటీ జనాభాకు సరిపడా కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్,సెమీ స్కిల్డ్ వేతన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, పారిశుధ్య కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు కె.ఓబులేష్, టి.సుంకన్న, కె.బాలరంగన్న, బేడల నాగేంద్ర, ఈశ్వరయ్య, కె.రాజశేఖర్, రత్నాలు, శ్రీనివాసులు, వి.వినయ్, ఇంజినీరింగ్ కార్మికుల సంఘం ఉపాధ్యక్షుడు మురళి, నాయకులు నరసింహా, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పి.చెన్నారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం



అతిథిని సన్మానిస్తున్న జెఎన్‌టియు సిబ్బంది

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి.. ఆరోగ్య సమాజం కోసం తోడ్పడాలని జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కళాశాలలో యాంటీ డ్రగ్స్ అడిక్షన్ ప్రోగ్రాంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ (మత్తు మందు) అలవాటు కాకూడదన్నారు. వీటి నుంచి ఎలా బయటపడాలి.. 16-26ఏళ్ల మధ్య ఉన్న యువతీ, యువకులు డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. డాక్టర్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలు కుటుంబం, సమాజం, మానవతా విలువలపైన ఎలాంటి ప్రభావం చూపుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కళ్యాణి రాధా, డాక్టర్ బి.ఓంప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కలిసిన శివకృష్ణచౌదరి



మంత్రితో శివకృష్ణచౌదరి

నార్పల : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను సోమవారం విజయవాడలోని ఛాంబర్‌లో తెలుగు సాంకేతిక నిపుణుల విభాగం ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు బొందలవాడ శివకృష్ణచౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా పలుఅంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా శింగనమల నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతను పరిశ్రామికవేత్తలుగా ప్రోత్సాహించాలని కోరారు. అలాగే మహిళల స్వయం ఉపాధి కల్పన కోసం డ్వాక్రా సంఘాలను మరింత బలోపేతం చేయాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన, ప్రవాస భారతీయులు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల పెట్టించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.

విద్యుత్ ఛార్జీల భారం మోపద్దు : సిపిఎం

ప్రజాశక్తి-పెద్దపప్పూరు



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో పేదలపై విద్యుత్ ఛార్జీల భారం వేయొద్దని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌తోపాటు విద్యుత్ శాఖ ఎఇకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు మాట్లాడుతూ ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రభుత్వం ప్రజలపై రూ.6.072 కోట్ల భారం వేయడానికి పూనుకుందన్నారు. ఇప్పటికే పెరుగుతున్న నిత్యావసర సరుకులతో సతమతమవుతున్న పేదలు విద్యుత్ ఛార్జీలను పెంచితే మరింత ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కావున వెంటనే విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు దేవేంద్రరెడ్డి, కుళ్లాయప్ప, శ్రీనివాసరెడ్డి, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

'నాడు-నేడు' అవినీతిపై విచారణ చేయండి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధార్థ

ప్రజాశక్తి-ఉరవకొండ



వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వజ్రకరూరు మండలంలోని పాఠశాలల్లో నాడు-నేడు పనుల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్ధార్థ్ డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ నాగరాజుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రకరూరు మండల కేంద్రంలోని పాఠశాలలో రెండు చిన్న మరుగుదొడ్లు కట్టించి, రెండు డ్రెయినేజీ గుంతలు తీయించారన్నారు. మరికొన్ని చోట్లు టైల్స్ వేయించి రూ.వేలు దోచుకున్నారన్నారు. అధికారుల నిర్లక్ష్యం.. కమీషన్లకు కక్కుర్తితోనే నాడు-నేడు పనుల్లో అవినీతి చోటు చేసుకుందని ఆరోపించారు. నాడు-నేడు పనుల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై వెంటనే విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఆందోళనలను శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నందు, హిరణ్య, వినయ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

చెక్‌డ్యాంల నిర్మాణానికి భూమిపూజ

యాడికి : మండల పరిధిలోని కోన ఉప్పలపాడు పంచాయతీ పరిధిలో ఉన్న ఓబుళాపురం గ్రామంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో రూ.40 లక్షలతో నిర్మించనున్న చెక్‌డ్యాంల నిర్మాణాలకు టిడిపి సీనియర్ నాయకులు చవ్వా గోపాల్‌రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తమ పంచాయతీలోని ఆర్డీటీ సంస్థ చేస్తున్న మంచి పనులకు తమ సహాయ, సహకారాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో ఎకాలజీ డైరెక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, టెక్నికల్ డైరెక్టర్ మురళీధర్, సెక్టార్ టీం లీడర్, ఇంజినీర్ బాలాజీనాయుడు, మున్నూరుస్వామి, సర్పంచి రామాంజనేయులు, మాజీ సర్పంచి రామకృష్ణ, రాయలసీమ జిల్లాల యువసేన అధ్యక్షులు గండికోట లక్ష్మణ్, ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు నరసింహా, ఉపసర్పంచి నరసింహారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

యాడికి : అమరవీరుల సంస్మరణ వార్షికోత్సవాల్లో మండల కేంద్రంలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఎదురుగా సోమవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో 128 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ ఈరన్న, సీనియర్ టిడిపి నాయకులు చవ్వా గోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమనాయుడు, మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య, వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

నీటి ట్యాంకు పరిశీలన

నార్పల : మండల కేంద్రంలోని గారబావి కాలనీలో ఉన్న నీటిట్యాంకును అధికారులు సోమవారం పరిశీలించారు. కాలనీలో నీటి ఎద్దడి ఎక్కువైంది. ఈనేపథ్యంలో ప్రజల విజ్ఞప్తి మేరకు ఇఒఆర్‌డి శైలజారాణి, సర్పంచి సుప్రియ, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీర్ జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి శ్యామల కలిసి గారబావి కాలనీలోని నీటి ట్యాంకును పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ట్యాంకుకు నీటి సరఫరా చేయటం సాధ్యం కాదని, అయితే కాలనీవాసులు నీటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

పలు వీధుల్లో స్ప్రేయింగ్

మండల కేంద్రంలోని పలు వీధుల్లో దోమల నివారణకు పంచాయతీ సిబ్బంది స్ప్రేయింగ్ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సర్పంచి మన్నీల సుప్రియ, పంచాయతీ కార్యదర్శి శ్యామల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పోస్టాఫీస్ వీధి, కల్లు అంగడి వీధి, ఉద్దిబాయి చేను, సుగాలి వీధి, శక్తినగర్ వీధుల్లో స్ప్రేయింగ్ చేపట్టారు.

వైభవంగా వాల్మీకి జయంతి వేడుకలు

బెలుగుప్ప : మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. తర్వాత అందంగా అలంకరించిన ట్రాక్టర్‌పై చిత్రపటాన్ని ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం పెద్దలు, వాల్మీకులు పాల్గొన్నారు.

పట్టాదారు పాసు బుక్కు పోయింది

బుక్కరాయసముద్రం పట్టాదారు పాసు బుక్కు పోయిన సంఘటన బుక్కరాయసముద్రం మండలలో చోటుచేసుకుంది పాసుబుక్ యాజమాన్యాలు తెలిపిన వివరాల మేరకు రెడ్డిపల్లి రెవిన్యూ గ్రామము రెడ్డిపల్లి పంచాయతీ అయినా రేకులకుంట గ్రామానికి చెందిన హెచ్ విమలా సుజాత భర్త నల్లప్ప అను వారి సర్వే నెంబర్ 281 /1 నందుగల 1.13 సెంట్లు భూమి గల పాసు బుక్కు 28-10-2024వ తేదీన రేకులకుంట నుండి అనంతపురం వైపు ఆర్టీసీ బస్సులో వచ్చు సమయంలో ఎక్కడో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబరు అయినా **7780467026** మరియు తాసిల్దార్ కార్యాలయం నందు గాని అప్పజెప్పవలసినదిగా కోరుతున్నాము.

కళ్యాణదుర్గం ఆర్‌డిఓగా వసంత్‌బాబు

కళ్యాణదుర్గం రూరల్ : కళ్యాణదుర్గం ఆర్‌డిఒ వసంత్‌బాబు నియమితులయ్యారు. దీంతో సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ వినూత్నను మర్యాద పూర్వకంగా కలిశారు.




ట్రైనీ కలెక్టర్ వినూత్నకు బొకే అందజేస్తున్న ఆర్‌డిఒ వసంత్‌బాబు

సాగు, తాగునీరు అందించాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సిపిఎం నేతల వినతి

ప్రజాశక్తి-గుంతకల్లు



కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న సిపిఎం నాయకులు

మండలంలోని చెరువుల్లో పూడిక తీయించి వ్యవసాయానికి సాగు నీరు, ప్రజలకు తాగునీరు అందించాలని సిపిఎం నాయకులు కోరారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని చెరువులు, కుంటల్లో పూడికతోపాటు ముళ్లకంపులను తొలగించాలని కోరారు. అదేవిధంగా హంద్రీనీవా కాలువ వద్ద రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్, కసాపురం పిల్ల కాలువ ద్వారా చెరువులను చిన్నచిన్న కుంటలకు నీరు నింపాలన్నారు. కాగా గ్రామ పంచాయతీల్లో 15వ ఆర్థిక సంఘం నిధుల్లో జరిగిన అవినీతిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. మండలానికి సంబంధించి 25 గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులను పక్కదారి పట్టించారన్నారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయకుండా గ్రామ పంచాయతీ అకౌంట్లో నుండి డబ్బులు పూర్తిగా ఖాళీ చేశారనే ప్రచారం జరుగుతోందన్నారు. కావున నిధుల దుర్వినియోగంపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కసాపురం రమేష్, కమిటీ సభ్యులు రామునాయక్, తదితరులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలి

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వైసీ రమేష్ కోరారు. సోమవారం గుంతకల్లులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. వారందరి సౌకర్యార్థం బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేస్తే సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ హాస్టల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వైటిసి రమేష్, వెంకటేష్, పట్టణ నాయకులు జయరామ్, జాకీర్, కేశవ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని వినతి

నియోజకవర్గ కేంద్రంలో మూతబడిన స్పిన్నింగ్ మిల్ తెరిపించి ప్రత్యామ్నాయ టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ నాయకులు సోమవారం స్థానిక ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో డివైఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు, నాయకులు సునీల్, బాలు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో అక్రమాలను అరికట్టాలి

సిపిఎం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-ఉరవకొండ



డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులు

జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో అక్రమాలపై విచారణ చేపట్టి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఎం ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, కాంగ్రెస్ డిసిసి కార్యదర్శులు సోనియా సీనా, ఇంద్రావతి ఓబులేసు డిమాండ్ చేశారు. సోమవారం ఉరవకొండలోని తహశీల్దార్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాన్ఫరెన్స్ హాల్ ముందు సిపిఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22న ఉరవకొండలో జరిగిన ఉపాధి హామీ సామాజిక తనిఖీలో దాదాపు రూ.78 లక్షలు అవినీతి జరిగినట్లు అధికారులు తేల్చారన్నారు. అయితే కేవలం రూ.9లక్షలు మాత్రమే అవినీతి జరిగిందని అధికారులు చెప్పుకొచ్చారన్నారు. దీన్నిబట్టి చూస్తే సామాజిక తనిఖీ అధికారులు చెప్పింది నిజమా.. ఉపాధి హామీ అధికారులు చెప్పింది నిజమా.. అని ప్రశ్నించారు. మండల వ్యాప్తంగా ఉపాధి హామీ నిధులపై సమగ్ర చేపట్టి నిధులు కాజేసిన అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఒ రవిప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ గౌడ్, మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జ్ఞానమూర్తి, సిద్ధప్ప, వెంకటేశులు, సీనప్ప, రవికుమార్, వీరాంజనేయులు, మురళి, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, రమేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పివికెకెలో 'మానవత విలువలు'పై సదస్సు

ప్రజాశక్తి-అనంతపురం



అతిథిని సన్మానిస్తున్న పివికెకె యాజమాన్యం

స్థానిక రుద్రంపేట రోడ్డులోని పివికెకె ఇంజినీరింగ్ కళాశాల(అటానమస్)లో 'మానవతా విలువలు, ఒత్తిడి నియంత్రణ' అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహించనున్న వర్క్‌షాప్ సోమవారం ప్రారంభం అయినది. కళాశాల ప్రిన్సిపల్ బండి రమేష్‌బాబు ఆధ్వర్యంలో మొదటి రోజున కార్యక్రమాన్ని జెఎన్‌టియు ఆచార్యులు కెబి.చిత్ర ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు పెద్దలను ఎలా గౌరవించాలి.. ఇతరుల పట్ల ఎలాంటి మెలుకువలతో మెలగాలనే విషయాలను వివరిస్తూ, ఒక సంపూర్ణమైన జీవితానికి కావాల్సిన మానవతా విలువలను ప్రిన్సిపల్ ఉదాహరణలతో వివరించి ఉత్తేజపరిచారు. కళాశాల మేనేజ్‌మెంట్ రిప్రజెంటేటివ్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ విలువల పరంపరలో వచ్చిన మార్పులను పాతతరానికీ, నేటి తరానికి అనుసంధానిస్తూ అవగాహన కల్పించారు. కళాశాల ఛైర్మన్ పల్లె వెంకట కృష్ణకిషోర్ విద్యార్థి దశలో తల్లి తండ్రి పట్ల అవలంబించాల్సిన విలువలు, గురువులకు ఇవ్వాల్సిన విలువలతోపాటు సాంకేతికతతో ఎలా పాటించాలో చక్కగా వివరించారు. కె.బి చిత్ర మాట్లాడుతూ మానవతా విలువల ప్రాముఖ్యత, వాటిని విద్యార్థి దశలో పాటిస్తూ ఒడిదుడుకులను ఎలా అధిగమించాలి, ఒత్తిడిని జయించి ఎలా ముందుకెళ్లాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్, హెచ్ఎస్ విభాగాధిపతులు టి.లక్ష్మీనరసప్ప, కె.కిరణ్‌కుమార్‌రావు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కార వేదిక'కు 28 అర్జీలు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్



సమస్యలను విన్నవిస్తున్న ప్రజలు

పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 28 అర్జీలు వచ్చాయి. ఇందులో 18 అర్జీలు భూ తగాదాలపై వచ్చాయి. ఇందులో భాగంగానే బ్రహ్మసముద్రం మండలంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఆర్‌డిఒ దృష్టికి తీసుకురాగా సంబంధిత తహశీల్దార్‌కు ఫోన్ చేసి ఇసుక రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతోపాటు పలు సమస్యలపై సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇకపోతే సమస్యలపై వచ్చిన అర్జీదారులతో జాయింట్ కలెక్టర్ వి.వినూత్న స్నేహపూర్వకంగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. దీంతో అర్జీదారులు సంతోషం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే దగ్గుపాటితో డిఆర్‌ఒ భేటీ

అనంతపురం రూరల్ : నూతనంగా నియమితులైన ఎ.మలోల సోమవారం అనంతపురంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేశారు.

మెప్మా ఆర్పీలతో పీడీ సమీక్ష

గుత్తి : మెప్మా సిఎంఎం, సిఓలు, ఆర్‌పిలతో ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతి సోమవారం స్థానిక కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్ధి అమలులో మెప్మా సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని ప్రాజెక్టు డైరెక్టర్‌కు మున్సిపల్ కమిషనర్ బి.జబ్బర్‌మియా కోరారు. కార్యక్రమంలో సిఎంఎం శ్రీనివాస్ రెడ్డి, సిఓ లు చంద్రశేఖర్, సురేఖ, మెప్మా ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

బొమ్మనహాల్ : మండల కేంద్రంలో పిడబ్ల్యు, ఎన్టీఆర్ క్యాంపుల్లో సీసీ రోడ్లు వేయడానికి సర్పంచి వన్నమ్మ సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ రూ.30 లక్షలతో సీసీ రోడ్లు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొత్తపల్లి మల్లికార్జున, పయ్యావుల అనిల్‌కుమార్, గ్రామస్తులు కాలవ శ్రీనివాసు, తనయుడు భరత్‌కుమార్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-అనంతపురం



చంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న జిల్లా ప్రయివేటు విద్యాసంస్థల అసోసియేషన్ నాయకులు

అనంతపురం జిల్లా ప్రయివేట్ విద్యాసంస్థల అసోసియేషన్ తరపున రూ.10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. ఈమేరకు సోమవారం రాజధాని అమరావతిలో జిల్లా ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి, అపుస్మా రాష్ట్ర నాయకులు కుసుమ పుల్లారెడ్డి, అనంత విద్యానికేతన్ కరస్పాండెంట్ నాయుడు, నాగపీరయ్య తదితరులు చంద్రబాబును కలిసి చెక్కును అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రయివేటు పాఠశాలల సమస్యలను సిఎంకు వివరించారు. సమస్యల పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని సిఎం హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు నిహాస్

కళ్యాణదుర్గం రూరల్ : రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు కంబదూరు మండలం నూతిమడుగు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన దాసరి నిహాస్‌యాదవ్ ఎంపికయ్యాడు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు నిహాస్‌కు అభినందనలు తెలిపారు.

ఇకెవైసి కోసం గ్యాస్ వినియోగదారులు బారులు

గార్లదిన్నె : గ్యాస్ వినియోగదారులు ఇకెవైసి చేయించుకునేందుకు బారులుదీరారు. దీపావళి పండుగ నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో వివిధ గ్రామాల నుంచి గ్యాస్ లబ్ధిదారులు మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్దకు తరలివచ్చారు. ఈ సందర్భంగా గ్యాస్ నిర్వాహకులు సుధాకర్‌రెడ్డి స్పందిస్తూ ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి సంబంధించి తమకు ఎలాంటి మార్గదర్శలు రాలేదన్నారు. అయితే తాము 8 నెలలుగా ఇకెవైసి చేస్తున్నామన్నారు. ఇకెవైసికి, గ్యాస్ బుకింగ్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు.

నేరాలు ఘోరాలు

అనుమతి లేని టపాసులు స్వాధీనం



పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న టపాసులు

యల్లనూరు : మండల పరిధిలోని గిర్రమ్మ బావి వద్ద ఓ ఇంట్లో అనుమతి లేకుండా ఉంచిన టపాసులను సోమవారం స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సత్యబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. గిర్రమ్మ బావి వద్ద ఓ ఇంట్లో అనుమతి లేకుండా టపాసులు నిల్వ ఉంచినట్లు సమాచారం అందగా ఎస్ఐ రామప్రసాద్ సిబ్బందితో వెళ్లి దాడి చేసి సుమారు రూ.10 లక్షల విలువజేసే టపాసులను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. టపాసులకు సంబంధించిన బిల్లులు, అనుమతులు ఉన్నాయా.. లేదా.. అని దర్యాప్తులో తేలాల్సి ఉందని సిఐ తెలిపారు.

జూదరులు అరెస్టు

పుట్లూరు : మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామం పాత రామాలయం వెనుక ఉన్న ఖాళీ జూదం ఆడుతున్న 9మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. జూదం ఆడుతున్న నిందితులను అరెస్టు చేసి రూ.3,470 నగదు, 52 పేకముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కర్నాటక మద్యం పట్టివేత

కళ్యాణదుర్గం రూరల్ : అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని పట్టుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా టాస్క్‌ఫోర్స్ సిఐ జయనాథ్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం గ్రామంలో అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ముఠాను వెంబడించి పట్టుకున్నట్లు తెలిపారు. ఈ దాడితో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోవడంతోపాటు 864 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.34,560 ఉంటుందన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది ఎంజి.గోపాల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలి

సర్వసభ్య సమావేశంలో ఎంపిపి లీలావతి

ప్రజాశక్తి-కణేకల్లు

గ్రామాల్లో ఏమైనా పనులు చేసినా.. సమావేశాలు నిర్వహించినా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని ఎంపిపి లీలావతి కోరారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. సమావేశ ప్రారంభంలోనే ఎంపిపి మాట్లాడుతూ మండల అధికారులు గ్రామాల్లో ఏమైనా పనులు చేసినా.. సమావేశాలు నిర్వహించినా.. ఆయా సర్పంచులు, ఎంపిటిసిలకు సమాచారం ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. జడ్పిటిసి పద్మావతి మాట్లాడుతూ వైసిపికి చెందిన జెడీటీసీ అయినప్పటికీ ప్రభుత్వం మారినా ప్రజల కోసమే పని చేయాలన్నారు. తమపై ఎంతో నమ్మకంతో ప్రజలు ఈ బాధ్యతను అప్పగించారన్నారు. తనవంతుగా జిల్లా పరిషత్ నిధులను కొంతమేరకు మండలానికి కేటాయించే విధంగా చూస్తామన్నారు. ఎంపిడిఒ శ్రీనివాసులు మాట్లాడుతూ అర్థాంతంగా ఆగిన భవనాలను ఆయా కాంట్రాక్టర్లతో మాట్లాడి పూర్తి చేయించాలని నాయకులకు సూచించారు. తహశీల్దార్ ఫణికుమార్ మాట్లాడుతూ ఏవైనా భూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కాగా ప్రతి సమావేశానికీ విద్యుత్ శాఖ అధికారులు హాజరు కావడం లేదని పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు ఎంపిడిఒ జోక్యం చేసుకుని జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి లీలావతి

గుత్తి కౌన్సిల్ సమావేశం బహిష్కరణ

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపల్ అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని నిరసిస్తూ మున్సిపల్ పాలకవర్గం కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించింది. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సభా మందిరంలో ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాగానే మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్‌పర్సన్ బి.వరలక్ష్మితో పాటు సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు మున్సిపాలిటీలోని వివిధ విభాగాల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ తీర్మానం లేకుండా వర్క్ ఆర్డర్లు ఎలా ఇస్తారని అధికారులను ప్రశ్నించారు. పలు వార్డుల కౌన్సిలర్లకు దృష్టికి తేకుండా జెసిబి ద్వారా ఆక్రమణల పేరుతో మురుగు కాలవలను తొలగించడం అన్యాయమన్నారు. అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చేది తామేనని చెప్పారు. అజెండాలోని అంశాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రొటోకాల్ పాటిస్తామని, కౌన్సిల్ తీర్మానం లేకుండా ఎలాంటి పనులు చేపట్టమని కమిషనర్ బి.జబ్బార్‌మియా చెప్పినా వినకుండా కౌన్సిల్ సమావేశాన్ని బాయికాట్ చేసి బయటికి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నద్దిముల్లా ఫారూఖ్,వి.వరదరాజులు, వెంకటరమణ, ఖాజాఖాన్, రూపావతి, బి.లక్ష్మీరాణి, రూతమ్మ, అరవింద్, నరేష్, వెంకటసుబ్బయ్య, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.


కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించి విలేకరులతో మాట్లాడుతున్న సభ్యులు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

ఉరవకొండ : మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఇబి.దేవి సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించాలని, యూనిఫాం ధరించి విధులకు హాజరు కావాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే నూతన భవనంలోకి చేరేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పావని, హెల్త్ సూపర్‌వైర్లు శేఖర్, స్వర్ణలత, ఫార్మాసిస్ట్ మంగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ రాణి, స్టాఫ్‌నర్సులు, సిహెచ్‌ఒలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

బెళుగుప్ప : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం మంగళవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ టి.లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ శాఖ అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసి సమావేశానికి హాజరు కావాలని కోరారు.

పశు వైద్యకేంద్రాల తనిఖీ

బెళుగుప్ప: మండల కేంద్రంతోపాటు గంగవరం పశువైద్య కేంద్రాలను ఉరవకొండ డివిజన్ ఉపసంచాలకులు పశు సంవర్తక శాఖ డాక్టర్ జి.వెంకటేష్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్య సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్, సిబ్బంది ఎర్రిస్వామి, అశోక్, అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

చోరీలను అరికట్టాలని వినతి

ఉరవకొండ : పట్టణంలో కొంతకాలంగా పెరిగిన చోరీలను నివారించాలని భారత చైతన్య యువజన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పవన్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఇటీవల పట్టణంలో ద్విచక్ర వాహనాలు, ఇళ్లలో చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్, జూనియర్, డిగ్రీ, కళాశాల ప్రాంగణాల్లో అల్లరి మూకలైన పోకిరీలు సంచరిస్తూ విద్యార్థినీ, విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారన్నారు. పోకిరీలు ఇష్టానుసారంగా వ్యవహరించకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు.

వీధిలైట్లు ఏర్పాటు

బెళుగుప్ప : మండలంలోని బెళుగుప్ప తండాలో పంచాయతీ నిధులతో సోమవారం వీధిలైట్లు ఏర్పాటు చేశారు. సుమారు 280 ఎఇడి బల్బులను అమర్చినట్లు సర్పంచి సాలిబాయి కుమారుడు ఆనంద్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి భర్త గంగ్యానాయక్, వార్డు సభ్యులు వెంకటేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

హామీలు ఇచ్చి మాట తప్పడం 'బాబు'కు అలవాటే..

మేయర్ మహమ్మద్ వసీం

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

ఎన్నికల్లో విద్యుత్తు ఛార్జీలను పెంచమంటూ ఎన్నికల సభల్లో పదేపదే చెప్పినటువంటి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీని ఎందుకు నిలబెట్టుకోవడం లేదని అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం ప్రశ్నించారు. సోమవారం అనంతపురంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా అప్పుడే ప్రజలపై బాదుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రతిసారి అధికారంలోకి రావడానికి చంద్రబాబు నాయుడు ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పట్టించుకోకుండా ఉండడం కొత్తేమీ కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతుండగానే కేవలం విద్యుత్తు చార్జీల భారం ద్వారానే 6072.86 కోట్లు ప్రజలపై భారం వేశారన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చకపోగా భారీగా విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలను మోసం చేస్తే ప్రజలు మిమ్మల్ని క్షమించరు అన్నారు. అధికారంలోకి రాకముందు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడడం చంద్రబాబు నాయుడు కు కొత్తేమీ కాదని రాష్ట్రంలోని ప్రజలందరూ ఇది గమనిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ అంటూ ప్రజలను నమ్మ బలికి ఇప్పటిదాకా ఒక్కటి అమలు చేయడం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఉంచి వాటిని అమలు చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అమలు చేయకపోగా అవి ప్రజలకు తెలియకుండా ఉంచే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. అధికారంలో ఉండి విద్యుత్ ఛార్జీలను పెంచిందే కాకుండా ఆ అపవాదును ప్రతిపక్షంలో ఉన్నటువంటి వైఎస్ఆర్సిపి పార్టీ మీద నిందలు మోపడం తగదన్నారు. ఇప్పటికైనా మించి పోయింది లేదని తక్షణమే పెంచాలని నిర్ణయించిన చార్జీలను ఉపసంహరించుకోవాలని లేదా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో విద్యుత్. చార్జీల పెంపును ఈ ఆర్ పి తిరస్కరించిందన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ల కూడా విద్యుత్ చార్జీల పెంపును రద్దు చేయాలని ఈ ఆర్ పి కి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ప్రతిపక్ష హోదాలో ఎన్నికల సభల్లో విద్యుత్ ఛార్జీలను పెంచను పెంచను, పెంచను అంటూ నొక్కి వక్కాణించిన మాటలను వీడియోల రూపంలో ప్రదర్శించారు



విలేకరులతో మాట్లాడుతున్న మేయర్ మహమ్మద్ వసీం

దండోరా జెండా ఎగరాలి

బుక్కరాయసముద్రం : మండలంలో మాదిగ పల్లెల్లో దండోరా జెండా ఎగరాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఇఎఫ్) జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దండోరా జెండాను ఎగురవేశారు. తర్వాత కేక్ కోసం పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దండోరా జెండాతో మాదిగలకు ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాకే వసంతకుమార్, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప మాదిగ, నాయకులు నాగభూషణ, హనుమంతురావు, కిష్టప్ప, మీసాల నాగభూషణ, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు


పోస్టర్‌ను విడుదల చేస్తున్న అధికారులు

ఉరవకొండ : సీజనల్ వ్యాధులు వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ముందస్తు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎంపిపి నరసింహులు, ఎంపిడిఒ రవిప్రసాద్ సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముద్రించిన కరపత్రాలను సోమవారం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో మలేరియా సబ్ యూనిట్ అధికారి భత్తుల కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలు వ్యాప్తి చెందకుండా లార్వాదశలోనే అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఫ్రైడేను డ్రైడేగా పాటించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రజలు కూడా ఇళ్లల్లోని పూలకుండీలు, కూలర్లు, టైర్లు, డ్రమ్ములు, పాత్రల్లో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. తద్వారా దోమలు పునరుత్పత్తి చెందకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ ఐజయ్య, మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్ప, డిప్యూటీ తహశీల్దార్ బోగన్నగౌడ్, మండల వ్యవసాయ అధికారి శుభకర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

అన్నక్యాంటీన్లపై దుష్ప్రచారం తగదు

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పేదలకు మూడు పూటలా కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్ భోజనం నాణ్యత లేదని దుష్ప్రచారం చేయడం బాధాకరమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం నగరంలోని ఓల్డ్ టౌన్ గుత్తి రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా భోజనం నాణ్యతను పరిశీలించారు. తర్వాత అక్కడే భోజనం చేశారు. ఈ సందర్భంగా భోజనం నాణ్యతపై కూలీలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ భోజనం బాగుందని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు అయిన తర్వాత ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. ముఖ్యంగా భోజనం నాణ్యత పై ప్రతి ఒక్కరి నుంచి సంతృప్తి కనిపిస్తోందన్నారు. అలాంటి భోజనం బాగా లేదని ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్,టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మాజీ కార్పొరేటర్ పావురాల శేఖర్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, కురుబ యువజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇస్మాయిల్, పోతుల మంజునాథ్, సుంకన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త మృతికి నివాళి

పుట్లూరు : రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని కొండుగారికుంట గ్రామానికి చెందిన కేశవనాయుడు (62)కు పలువురు నివాళులర్పించారు. ఇందులో భాగంగా టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు, తదితరులు కేశవనాయుడు మృతదేహానికి పూలమాల వేసి అంజళి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేశవనాయుడు మృతి పార్టీకి తీరని లోటు అన్నారు.

అన్నదానం

పుట్లూరు : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద సోమవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, ఎంవి.సుబ్బయ్య, కాశిరెడ్డినాయన శిష్యుడు అన్నవరం రాఘవరెడ్డి నాయన, రాగి పిండి ఇంద్రసేనారెడ్డి, కుందు శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.